RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:32 WEDNESDAY , JUNE 3,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :32 బుధవారం, జూన్ 3, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి
- 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన - మిగతా2లో

## సంక్షేమం-అభివృద్ధి-సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం



ధర్మఘంట జూన్ 02 :

సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన - మిగతా2లో

## తమిళనాడులో బీజేపీకి గట్టి షాక్.. పార్టీకి అన్నామలై రాజీనామా!

ధర్మఘంట జూన్ 02:

తమిళనాడు బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఫైర్ బ్రాండ్ నేతగా పేరుపొందిన అన్నామలై మంగళవారం పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌తో సమావేశమై తన రాజీనామా లేఖను సమర్పించారు. - మిగతా2లో



## యూఎస్‌లో 30 మంది భారతీయుల జైలు

ధర్మఘంట జూన్ 02:

యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 30 మంది భారతీయులను అరెస్ట్ చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వెల్లడించింది. త్వరలో వారిని స్వదేశానికి పంపుతామని స్పష్టం చేసింది. అరిజోనాలో యూమా సెక్టార్‌లో సరిహద్దు తనిఖీల్లో భాగంగా 52 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించింది. వారిలో 36 మంది ట్రక్ డ్రైవర్లుగా పని చేస్తున్నారని తెలిపింది. అందులో 30 మంది భారతీయులు కాగా.. మిగిలిన వారు మెక్సికో, ఎల్ సాల్వెడార్, రష్యాలకు చెందిన వారని - మిగతా2లో



## తెలంగాణలో చిచ్చుపెట్టొద్దు: పవన్ పై అద్దంకి దయాకర్ ఫైర్



ధర్మఘంట జూన్ 02 :

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న హైదరాబాద్ - మిగతా2లో

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. తెలుగులో శుభాకాంక్షలు తెలిపిన పీఎం మోదీ, అమిత్ షా!

ధర్మఘంట జూన్ 02 :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలకు తెలుగులో హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో - మిగతా2లో



## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్



ధర్మఘంట జూన్ 02 :

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే - మిగతా2లో

## విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం

- జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్
- తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య



## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్ పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ధర్మఘంట జూన్ 02 :

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని - మిగతా2లో



## యూఎస్‌లో 30 మంది భారతీయుల అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

అయితే వీరిలో కొందరు వాషింగ్టన్, కాలిఫోర్నియా, న్యూయార్క్, వర్జీనియా తదితర ప్రాంతాల నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందారని వివరించింది. మరికొందరు వద్ద ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేవని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పష్టం చేసింది. తనిఖీల్లో భాగంగా వీరి వద్ద జో బైడెన్ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ఉపాధి పత్రాలను గుర్తించామని తెలిపింది. కానీ ఇప్పుడవి చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ఫెడరల్ చట్టం ప్రకారం వారందరిని స్వదేశానికి పంపుతామని పేర్కొంది. అమెరికాలో ఇటీవల వాణిజ్య వాహనాలను నడుపుతూ భారతీయ సంతతికి చెందిన పలువురు ట్రక్ డ్రైవర్లు ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీంతో వారిని అరెస్ట్ చేశారు. ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ తరహా ప్రమాదాలు నివారించేందుకు ప్రతి రోజు తనిఖీలు చేపట్టినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వెల్లడించింది.

## తమిళనాడులో బీజేపీకి గట్టి షాక్.. పార్టీకి అన్నామలై రాజీనామా!

-మొదటిపేజీ తరువాయి

మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై, 2020లో బీజేపీలో చేరి అనతికాలంలోనే రాష్ట్రంలో కీలక నేతగా ఎదిగారు. అయితే, పార్టీలో తనకు సరైన అవకాశాలు లభించడం లేదని, ముఖ్యంగా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానం ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసినప్పటికీ, దానిని ఆయన తిరస్కరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, బీజేపీ కూటమి పరిమిత స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల తర్వాత పార్టీ నాయకత్వంతో ఆయనకు విభేదాలు పెరిగాయి. రాజీనామా అనంతరం అన్నామలై వెంటనే కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో లేరని, జాతీయవాద భావజాలంతో తొలుత ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించి, భవిష్యత్తులో దానిని రాజకీయ పార్టీగా మార్చే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా, చెన్నైలో ఆయన మద్దతుదారులు ఇప్పటికే భారీ పోస్టర్లు ఏర్పాటు చేశారు.

## తెలంగాణలో చిచ్చుపెట్టొద్దు: పవన్ పై అద్దంకి దయాకర్ ఫైర్

-మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజున సభ పెట్టడం ద్వారా పవన్ కల్యాణ్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం పవన్‌కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన తలపెట్టిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత తెలంగాణను లక్ష్యంగా చేసుకునే బీజేపీ వ్యూహంలో భాగంగానే పవన్ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ బీజేపీ, సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆయనకు తెలంగాణపై మొదటి నుంచీ వ్యతిరేకత ఉందని విమర్శించారు. బీజేపీ విష కౌగిలిలో చిక్కు కోవద్దని పవన్‌కు హితవు పలికారు. నరనరాన తెలంగాణ వ్యతిరేకత నింపుకున్న వ్యక్తి ఇక్కడ రాజకీయం చేస్తామంటే ఊరుకుంటామా అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తెలుగు ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ఏపీలో పాలనపై దృష్టి పెట్టకుండా తెలంగాణ వ్యవహారాల్లో అనవసర జోక్యం చేసుకోవడం తగదని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సభకు నిరాకరిస్తే, కనీసం ప్రెస్ మీట్‌కు అవకాశమివ్వాలని చెప్పడం విడ్డూరమని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుంటే బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. తెలుగులో శుభాకాంక్షలు తెలిపిన పీఎం మోదీ, అమిత్ షా!

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం సాహసం, సంకల్పం, పోరాట పటిమకు ఒక శక్తిమంతమైన ప్రతీక అని ప్రధాని మోదీ కొనియాడారు. ఇక్కడి ప్రజల సృజనాత్మకత, వ్యాపార నైపుణ్యాలు అద్భుతమైనవని, వికసిత భారత్ కలని సాకారం చేయడంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని స్పష్టం చేస్తూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అమిత్ షా సైతం తెలుగులోనే తన సందేశాన్ని పంచుకుంటూ తెలంగాణ విశిష్ట సంస్కృతిని, పారిశ్రామిక నైపుణ్యాన్ని అభినందించారు. దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ కీర్తిని మరింత పెంచుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంటూ ఆయన తన సందేశాన్ని 'జై తెలంగాణ'తో ముగించారు. దేశంలోని ఇద్దరు అగ్రనేతలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఇక్కడి ప్రజలకు గౌరవపూర్వకంగా మాతృభాషలోనే శుభాకాంక్షలు తెలపడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# సంక్షేమం-అభివృద్ధి-సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

పౌరుడికి సామాజిక, ఆర్థిక,రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడమే లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి,2,01,163 మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్లు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా,రూ.441 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ద్వారా 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలో 458 స్వశక్తి భవనాల నిర్మాణం కొనసాగుతోందని,మహిళా సంఘాలకు వడ్డీ రాయితీలు,ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద జిల్లాలో 3.43 లక్షల మంది రైతులకు రూ.270.93 కోట్లు జమ చేశామని, ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లు భారీ స్థాయిలో నిర్వహించామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో విద్యుత్, సాగునీరు,విద్య,వైద్యం, తాగునీరు, గ్రామీణాభివృద్ధి, రహదారులు,ఉపాధి, క్రీడలు,పర్యాటక రంగాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్లతో రోప్‌వే, అమృత్ 2.0 పథకం కింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా రహదారులు, వంతెనలు,సాగునీటి ప్రాజెక్టులు,మార్కెట్ యార్డులు, విద్యా ,వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్య సమర యోధులను సత్కరించి,రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు, ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి అధికారులను అభినందించారు..

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరిణామాల పై హుస్నాబాద్ లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్ పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతిం చిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

# విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి సాగిన వివక్ష, అవమానాలు, అణచివేతకు ముగింపు పలికిన జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన రోజని ఆయన అభివర్ణించారు. అమరవీరుల త్యాగాలు, ఉమ్మడి ఆత్మగౌరవ పోరాటం వల్లే తెలంగాణ ప్రజలు విముక్తి సాధించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో వినిపించిన "తెలంగాణ వచ్చుడా... కేసీఆర్ సచ్చుడా" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ.. 60 ఏళ్ల సుదీర్ఘ కలని నిజం చేయడంలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ స్వరాష్ట్ర ఉద్యమంలో కానీ, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కానీ, కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసిందని స్పష్టం చేశారు. నేటికీ తమ పార్టీ ప్రజల గొంతుకగా నిలుస్తూ... తెలంగాణ అస్తిత్వానికి, ప్రగతికి ఒక రక్షణ కవచంలా నిలబడిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతున్న తరుణంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఒక ప్రత్యక్ష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల సేవ కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్న విద్రోహ, వ్యతిరేక శక్తుల నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఈ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా మనమంతా మళ్లీ ఒకసారి ప్రతిజ్ఞ చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన ఘన నివాళు లర్పించారు.

# ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్ పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

# సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన



-జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా.

-ప్రాథమిక పాఠశాల నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు నూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం.

-1,54,598 మంది రైతులకు రూ.114 కోట్ల 4 లక్షల రైతు భరోసా నిధులు జమ

-రూ.767 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.

-1,39,760 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్.

-ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా మహిళలకు 193 కోట్లు ఆదా.

-మహిళా సంఘాలకు రూ.507 కోట్లకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణాలు.

-74,157 వ్యవసాయ కనెక్షన్లకు 382 కోట్ల 65 లక్షల సబ్సిడీతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్.

-రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 14,983 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు..

-6451 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 126 కోట్ల రూపాయలు విడుదల.

-93 వేల 659 మంది లబ్ధిదారులకు 252.22 కోట్ల చేయూత పెన్షన్ పంపిణీ.

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 2 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తదుపరి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పూలమాలలు సమర్పించారు. తదుపరి పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లాలోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, రూ.66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691



గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో మహిళలు రూ.193.35 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 6,451 ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.126 కోట్లు జమ చేశామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,39,760 కుటుంబాలకు రూ.135.92 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి మిషన్ కింద జిల్లాలోని 6,851 స్వయం సహాయక సంఘాలకు రూ.454.66 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 1,642 సంఘాలకు రూ.52.90 కోట్ల స్త్రీనిధి రుణాలు అందించామని చెప్పారు. 8,909 సంఘాలకు రూ.18.03 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 15 అద్దె ఆర్టీసీ బస్సులు, ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్, ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 5,668 మహిళా ఎంటర్‌ప్రైజ్‌లు స్థాపించబడ్డాయని పేర్కొన్నారు. రంగంపల్లి వీ-హబ్ కేంద్రం ద్వారా 376 మందికి శిక్షణ అందించామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని తెలిపారు. నరేగా కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 456 మంది రైతులకు రూ.1.92 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద 1,54,598 మంది రైతులకు రూ.114.04 కోట్ల నిధులు జమ చేశామని చెప్పారు. 50 శాతం సబ్సిడీపై 6,900 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. రైతు బీమా కింద గత రెండు సంవత్సరాల్లో మరణించిన 1,002 మంది రైతు కుటుంబాలకు రూ.44.85 కోట్ల పరిహారం అందించామని పేర్కొన్నారు. 2025-26 యాసంగి సీజన్‌లో 334 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.767.09 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా 3,472 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ చేపట్టి రూ.1.78 కోట్ల సబ్సిడీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 1,162 ఎకరాలకు రూ.3.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలోని 74,157 వ్యవసాయ కనెక్షన్లకు రూ.382.65 కోట్ల సబ్సిడీతో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద 9.5 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం కింద 1,094 సోలార్ రూఫ్‌టాప్‌లను 7.287 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 9 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నందిమేడారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తూ రూ.51.28 కోట్లతో 1,486 గృహాలు, 628 వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో రూ.39 కోట్ల 11 లక్షల వ్యయంతో 14,983 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించగా, తెలంగాణ హబ్ డయాగ్నోస్టిక్స్ ద్వారా 95,624 మంది నుంచి 1,72,159 శాంపిల్స్ సేకరించి 3,39,906 పరీక్షలు ఉచితంగా నిర్వహించామని, 108 అంబులెన్స్ ద్వారా 13,937 మందికి, 102 సేవల ద్వారా 16,924 మంది గర్భిణులు, చిన్నారులకు రవాణా సౌకర్యం కల్పించారు. రామగుండం క్రిటికల్ కేర్ భవనం, మేడారం సీహెచ్‌సీ లను ప్రారంభించగా, రూ.51 కోట్లతో జిల్లా ఆసుపత్రి, రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, భవనాల అభివృద్ధికి ప్రభుత్వం భారీ స్థాయిలోనిధులు కేటాయించిందని, జిల్లాలో 102.06 కిలో మీటర్ల మేర 22 డబుల్ రోడ్డు విస్తరణకు రూ.921.93 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రూ.497.03 కోట్లతో 17 వంతెనల నిర్మాణం, విస్తరణ పనులు చేపట్టగా 9 పూర్తయ్యాయని, వరదలతో దెబ్బతిన్న రహదారులను రూ.31.81 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టి 16 పనులు పూర్తి చేశామని అన్నారు. పెద్దపల్లి--కాల్వ శ్రీరాంపూర్ మార్గంలో రూ.119 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు 75 శాతం పూర్తయ్యాయని, అలాగే రూ.160.30 కోట్లతో రామగుండం ఆసుపత్రి భవనం, రూ.104.81 కోట్లతో కోర్టు, ఇతర భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధి రంగంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాల విస్తరణ చేపడుతోందని, అమృత్-2.0 పథకం కింద జిల్లాలో రూ.289.46 కోట్లతో ఎస్‌టీపీలు, సీవర్ ట్రంక్ మెయిన్‌ల, యూఐడీఎఫ్ నిధుల ద్వారా రూ.226 కోట్లతో మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.67.59 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు, మంచినీటి పైప్‌లైన్ పనులు అమలులో ఉన్నాయి. మెప్మా ఆధ్వర్యంలో 714 సంఘాలకు రూ.96.52 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 34,707 మంది వీధి వ్యాపారులకు రూ.68.32 కోట్ల పీఎం స్వనిధి రుణాలు, 994 సంఘాలకు రూ.21.11 కోట్ల స్త్రీనిధి ఆర్థిక సహాయం అందించామన్నారు. మత్స్య శాఖ ద్వారా 26,051 హెక్టార్లలో కోటి 58 లక్షల చేప పిల్లల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన 23 మత్స్యకార కుటుంబాలకు రూ.1.15 కోట్ల పరిహారం అందించామని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా 706 అంగన్‌వాడీ కేంద్రాల్లో 3,710 మంది గర్భిణీలు, 2,930 మంది బాలింతలు, 33,441 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. 153 మంది దివ్యాంగులకు పరికరాలు, 21 మందికి స్వయం ఉపాధి రుణాలు, 9 దివ్యాంగ జంటలకు వివాహ ప్రోత్సాహకాలు అందించామని పేర్కొన్నారు. యువజన, క్రీడా రంగంలో రూ.2.50 కోట్లతో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, రూ.1.50 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 266 మందికి ఉపాధి కల్పించే 22 పరిశ్రమలకు రూ.11.24 కోట్ల పెట్టుబడులతో టీజీ-ఐపాస్ అనుమతులు మంజూరు చేశామని, పీఎంఈజీపీ కింద 29 యూనిట్లు, టీ-ఐడియా, టీ-ప్రైడ్ ద్వారా 42 పరిశ్రమలకు రూ.7.67 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 3,515 మంది యువత పాల్గొనగా 933 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. అగ్నివీర్ శిక్షణ ద్వారా 47 మంది ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక



రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నీలోజిపల్లిలో ఘనంగా జెండా ఆవిష్కరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నీలోజిపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి,వార్డు సభ్యులు , పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను కొనియాడుతూ, వారి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

## ఆడబిడ్డకు కోదురుపాక సర్పంచ్ భరోసా

-రూ.5 వేల చెక్కు పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

కోదురుపాక గ్రామ సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆడబిడ్డకు కోదురుపాక సర్పంచ్ భరోసా" పథకం కింద నేడు మరో ఆడబిడ్డకు రూ.5,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ గ్రామంలో జన్మించే ప్రతి ఆడబిడ్డకు పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిచి, తమ సొంత నిధులతో రూ.5,000 జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అమూశాల శ్రీకాంత్ -- ప్రియాంక దంపతుల కుమార్తె పేరుపై ఖాతా ప్రారంభించేందుకు రూ.5,000 చెక్కును అందించినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమకు వీలైన మేరకు ఆ ఖాతాలో పొదుపు చేస్తూ వెళితే, భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసం లేదా వివాహ సమయంలో ఆర్థికంగా ఉపయోగపడుతుందని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు అన్నాళదాస్ లక్ష్మీనారాయణ, ర్యాకం ఎల్లవ్వ, పెంజర్ల కావ్యశ్రీ, సులోచన, బలాగోని సమతా, నాగుల లావణ్య, రవివర్మ, గ్రామాభివృద్ధి నాయకులు బండి శ్రీను, నాగుల వంశీ, అంజయ్య, మైలారం శ్రీనివాస్, లచ్చయ్య, ర్యాకం రాజేష్, సారంపల్లి రవి, కమల్ తదితరులు, యువకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం,జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సి ఈ వో పి. నరేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చండూర్ జూన్ 2 తెలంగాణ పత్రిక

చండూరు మున్సిపాలిటీ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, జాతీయ పతాకం ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడి ప్రజలందరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం , మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, సామ సుజాతయాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ , కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్ వార్డ్ ఆఫీసర్లు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం . అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, ఫ్రాలు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మంగపేట,జూన్02(తెలంగాణ పత్రిక)



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉద్యమకారుడు, పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్ అక్క పల్నాటి రామునమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ మృతురాలి నివాసానికి చేరుకుని, ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆ తర్వాత జరిగిన రామునమ్మ అంతిమయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ సింగారిబోయిన నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పప్పు వెంకట్ రెడ్డి, కూర్బన్ ఆలీ, వాసుదేవ మూర్తి, చీకుర్తి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరావు, దంతనపల్లి నరేందర్, మూగల రమేష్ ఉన్నారు. అలాగే మంగపేట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, బోర్ నర్సాపూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన నాయకులు పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, కేక్కం జగదీష్, మంగపేట మండల మాజీ సామాజిక మాధ్యమాల బాధ్యులు గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

లిలిమంగపేట, జూన్ 02:(తెలంగాణ పత్రిక)



మంగపేట మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగపేట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్, ప్రాంతీయ పరిషత్ సభ్యులు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మరియు జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ముందుగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అంజలి ఘటించారు. అనంతరం గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ క్రమంలోనే సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మీనారాయణ పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని, అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో ,పిఏసిఎస్ మాజీ ఉపాధ్యక్షులు కాడబోయిన నరేందర్, పిఏసిఎస్ మాజీ దర్శకులు సింగరబోయిన నర్సయ్య, అల్పసంఖ్యాక వర్గాల సీనియర్ నాయకులు అయూబ్, అఫ్జల్, అన్వర్, నిజాం, మహిళా సీనియర్ నాయకురాళ్లు కాటూరి సుగుణ, తిరుపతమ్మ, యువజన నాయకులు పిల్లలమర్రి వేణు, లంజపల్లి సారయ్య, పార్టీ నాయకులు పలిన రమేష్, కొమురవెల్లి, యాదగిరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-లబ్ధిదారులకు పథకాలు పంపిణీ
-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు. అనంతరం



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

-స్టాళ్ల పరిశీలన

అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.



కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పి నాగేంద్రాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అభివృద్ధికి బీజేపీయే ప్రత్యామ్నాయం

-రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ భోగ శ్రావణి.

జగిత్యాల పట్టణం జూన్ 2 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేకమంది ఉద్యమకారుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ



బాటలోనే నడుస్తోందని ఆరోపించారు.ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆకర్షించడం తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని పేర్కొన్నారు. 2014 ఫిబ్రవరి 18న పార్లమెంటులో ప్రవేశపెట్టిన తెలంగాణ బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతు ఇవ్వడం వల్లే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అనాడు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు ప్రతిపక్ష నాయకురాలిగా సుష్మా స్వరాజ్ బలమైన మద్దతు ఇచ్చారని, బిల్లు ఆమోదం పొందడంలో బీజేపీ సహకారం కీలకమైందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు నిమ్మల నాగరాజు, సిరిపురం శ్రీలత-శ్రీనివాస్, నలవాల తిరుపతి, జుంబర్తి దివాకర్, మ్యాదరి అశోక్, ఓరుగంటి చందు, దురిశెట్టి మమత, డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల, కొక్కు గంగాధర్ ఆముద రాజు, గుంటుక సదాశివ్, మరిపెల్లి సత్యం, పిందేరు భానుప్రియ, ఇట్యాల రాము, గాదాసు రాజేందర్, కొప్పు భాస్కర్, గర్వందుల రమేష్, కాశెట్టి తిరుపతి, ముద్దం నాగరాజు, మేడిపల్లి పుష్పారెడ్డి, చెన్నడి మధురిమ, సింగం పద్మ, మామిడల కవిత, దూరిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి మైదానంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 2

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ, సహకార, చేనేత ఛ జౌళి శాఖల మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పరేడ్ గ్రౌండ్ నందు పోలీస్



అధికారులచే గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 2 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు, పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది మహనీయుల త్యాగాల ప్రతిరూపం అని వారి పోరాటాల, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అదేవిధంగా సామాన్య ప్రజలకు న్యాయం చేకూరే విధంగా సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పతకాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇన్స్పెక్టర్ రాజు వర్మ చర్ల పోలీస్ స్టేషన్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్స్ బి.రవి ఇరువురికి శౌర్య పతకాలు వచ్చిన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో కఠిన, ఉత్తమ సేవ, సేవ పతకాలు పొందిన వారికి కూడా అభినందనలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజనల్ డిఎస్పి ఆదినారాయణ, డిసిఆర్బి డీఎస్పీ మల్లేష్ స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

జగిత్యాల పట్టణం జూన్ 2(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ అధికారులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు.వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడంలో సమిష్టిగా పనిచేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ఏఓ శశి కళ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు, ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది,మహిళా పోలీస్ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాచలం, జూన్ 2: (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళవారం జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటలకు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ శివనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత,



మానవీయ విలువలతో కూడిన సేవలే సమాజానికి బలమైన అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాది గోడపర్తి నాగరాజు పాల్గొని ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలో నైతిక విలువలను కాపాడుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని వారు అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సామాన్య ప్రజలకు చేరవేస్తూ న్యాయం కోసం నిరంతరం కృషి చేయడం ప్రతి న్యాయవాది బాధ్యత అని పేర్కొన్నారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ వేడుకల్లో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి, చట్టం పట్ల గౌరవం, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో ముగిసింది.

# దమ్మపేటలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్

దమ్మపేట, జూన్ 02, తెలంగాణ పత్రిక

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరు తెలంగాణ తల్లి ఫోటోకు పూలు జల్లి నమస్కరించి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం మిఠాయిలు ఒకరొకరు తినిపించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. పాలకవర్గ సభ్యులు సిబ్బందికి స్వీట్ బాక్స్ లు పంచారు. తదనంతరం పాలక వర్గ సభ్యులు వివిధ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వై.యస్.ఆర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల



రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో రామ్ నరేష్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ కుమార్, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ తేజరాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ షఫీక్, అటవీ క్షేత్ర కార్యాలయంలో ఎఫ్ఎర్వో శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వాసం రాణి శ్రీను, వ్యవసాయ శాఖ, సొసైటీ కార్యాలయంలో ఎల్లిన రాఘవరావు, డీసీసీ బ్యాంక్ లో రూపవతి, జీసీసీ కార్యాలయంలో బి.వెంకటేశ్వరరావు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, నాయకులు పైడి వెంకటేశ్వరరావు, సోయం ప్రసాద్, అత్తులూరి వెంకట రామారావు,



చిన్నశెట్టి యుగంధర్, గడ్డిపాటి సత్యం, దారా నాగేశ్వరరావు, మురహరి రఘు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, దారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, బద్దె వెంకటలీల ధర్మసోతు పద్మ, నరేష్, పూనెం పోలమ్మ, షేక్ గోరె, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, దాసరోజు రామారావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పానుగంటి సుబ్బారావు, పగడాల కృష్ణారావు, గట్ల సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వనమాల శ్రీనివాసరావు వసంత, కందుల వెంకటేశ్వరరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా , ఉల్వాల రాములు, అన్నవరపు నాగేంద్రరావు, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి సింగరేణి ఎదగడమే లక్ష్యం కావాలి








-తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకొనిరావాలి
-ప్రతీ ఒక్కరూ తమ తమ విధులను సమర్థంగా నిర్వహిస్తే కంపెనీ అభివృద్ధి సాధ్యం
-పోటీ మార్కెట్లో నిలబడడానికి అంకితభావంతో పనిచేయండి
-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ
-డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 2

తెలంగాణలో ముఖ్యమైన కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే తెలంగాణ రాష్ట్రానికి మనం అందించే గౌరవం అని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ తమ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని సందేశం ఇచ్చారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికే కాక, ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తుందని క్రమంగా అంతర్జాతీయ స్థాయికి విస్తరించడమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనేకమంది యువకులు, నాయకులు త్యాగాలు చేసిన ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని ఇక్కడ యువత ఉద్యోగాలు సాధించగలిగారని ఆయన వివరించారు. సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అయితే ఓపెన్ కాస్ట్ గనులు, భూగర్భ గనులలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని, నాణ్యత మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. సభా కార్యక్రమానికి ముందు ఆయన తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఎల్. శ్రీనివాస్ (ఏజీఎం పర్చేస్), వై. లక్ష్మీనారాయణ (ఎంవీ డ్రైవర్), డి. రుద్రమ్మ (ఔట్ సోర్సింగ్ ఉద్యోగి) లను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డైరెక్టర్ (పర్సనల్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు

# నీలోజిపల్లిలో భక్తి పారవశ్యంలో బోనాల మహోత్సవాలు

-గ్రామ ఆరాధ్య దేవతలకు ఘనంగా బోనాల సమర్పణ
-ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన గ్రామం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గ్రామ ఆరాధ్య దేవతలు శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ దుర్గమ్మ తల్లి వారి బోనాల మహోత్సవాలు బుధవారం (జూన్ 3) అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోగా, ఎక్కడ చూసినా భక్తి పారవశ్యం నెలకొంది. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవాల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించారు. యువత, పెద్దలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాలు, జైజైధ్వానాలు, ప్రత్యేక పూజలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ ప్రజల విశ్వాసాలకు కేంద్రబిందువైన ఆలయాలను సర్పంచ్ అనుముల భాస్కర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం పునర్నిర్మాణం చేయించి, నూతన హంగులతో సుందరంగా తీర్చిదిద్దడం విశేషంగా ఆకట్టుకుంది. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసినందుకు గ్రామస్తులు సర్పంచ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, బోనాల మహోత్సవాలు గ్రామ ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, నాయకులు గూడ బాలకిషన్, చెంచు సంపత్, ఎల్ల కిషన్ రెడ్డి, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, కొనుకటి కమలాకర్, అనుముల దేవయ్య, అనుముల అనంతరెడ్డి, జక్కని లక్ష్మినారాయణ, కొనుకటి చంద్రయ్య, ఆవుల నాగరాజు, ఆవుల మల్లయ్యతో పాటు గ్రామ పెద్దలు,




మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బోనాల మహోత్సవాల సందర్భంగా నీలోజిపల్లి గ్రామం భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలిచి ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది

# ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

-జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షురాలు అరుణ.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2



రాష్ట్ర అవతరణ వేడుకలు జగిత్యాల జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ జెండా ఎగురవేశారు. ఈ సశీదర్బంగా స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీఎన్జిఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేధర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ ,ట్రస్మా,అధ్యక్షులు వకీల్ ,పెన్షనర్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్, మహే ముద్, సాయిబాబ, నాల్గవ తరగతి ఉద్యోగ జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ, కోశాధికారి, చిర సతీష్ కుమార్, పిల్లి శ్రీనివాస్, భాగ్య, సృజన, రామదేవి, శాంత, అరుణ, షేవకత్, సుమన్, జల, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి. వసంతి బాధ్యతల స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 2 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి (డిఇఓ)గా డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి ని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) శంభు ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేశారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని డి. వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగా వచ్చిన డి టీ వో శ్రీనివాసు సన్మానించిన మహమ్మద్ లాల

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కి ప్రమోషన్ పొంది మంగళవారం రోజున వచ్చిన డి.టి వో డి.శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర లీగల్, హ్యూమన్ రైట్స్ డిప్యూటీ చైర్మన్ లాల మొహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు .ఈ కార్యక్రమంలో సందీప్, సురేందర్, సత్తయ్య లు పాల్గొన్నారు.



# జిల్లా నుండిబదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

కామారెడ్డి, జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని బదిలీ పై వెళుతున్న అధికారులను జ్ఞాపికను అందించి సన్మానించారు జిల్లా గ్రామీణ సంక్షేమ అధికారి (డీజీడబ్ల్యూఓ) ఎం. సతీష్ ,, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి (డీబీసీడీఓ) కె. జయరాజ్ బదిలీలు జరిగిన సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అధికారుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి భవిష్యత్ బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎం. సతీష్ , కె. జయరాజ్ గారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వారి సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.

## కామారెడ్డి కల్కి ఆలయంలో అన్నప్రసాద వితరణ

-నేటి అన్నప్రసాద దాతగా పుల్గం రాఘవ రెడ్డి



కామారెడ్డి, జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం(కల్కి ఆలయం)లో మంగళవారం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నేటి అన్నదాతగా తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుల్గం రాఘవ రెడ్డి ఆర్థిక సహకారాన్ని అందజేయడం జరిగింది,వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్న ప్రసాదాన్ని 300 మందికి అందజేయడం జరిగింది.ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంతోమంది పేదలకు అన్న ప్రసాదం ఒక పూట ఆకలిని తీర్చుతుందని ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు తెలియజేశారు.కుటుంబ సభ్యుల పుట్టినరోజు,పెళ్లిరోజు సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.అన్నదానానికి ఆర్థిక సహకారాన్ని అందించాలనుకున్న దాతలు 9849601438 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు,ఎర్రం నారాయణ,పప్పుల శ్రావణి,పప్పుల జ్యోతి,పాత స్వరూప,బాలనారాయణ లు పాల్గొన్నారు.

## ఈనెల 9, 10 తేదీలలో రాజధానిలో రైతు కూలీ సంఘంరాష్ట్ర మహాసభ లు

ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఫిరంగి రాజేశ్వర్



కామారెడ్డి, జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

సామ్రాజ్యవాదులకు తలవంచి భారతదేశ సంపదను దోచి పెడుతున్న పలకవర్గాల కుట్రల్ని వ్యతిరేకిద్దాం, అడవులు, భూములు, ఖనిజాలు, నీరు, గుట్టలు, కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం, ఇసుక మాఫియాను తక్షణమే నిలిపివేయాలి, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగ పోరాటాలు చేద్దాం రైతు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు అందజేయాలి రైతులకు వర్షాకాల పంటలకు విత్తనాలు, ఎరువులు క్రిమి సంహారక మందులు కూడ సకాలంలో అందుబాటులో ఉంచాలి, కౌలు రైతులను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి కూలీ రైతు కుటుంబాలను భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వభూములను గుర్తించి వారికి భూములు పంపిని చేయాలి ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరామ్, బీఎస్పీ రాష్ట్రనాయకులు ఎర్ర శివరాజు, టిఎంఆర్పిఎస్జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, మరియు కొంతమంది రైతులు ఈ గోడ ప్రతుల ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

మంగపేట,జూన్ 02(తెలంగాణ పత్రిక)



మంగపేట మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు వారం రోజులుగా ఇరువురు జట్లతో క్రికెట్ ఆడి గెలుపొందిన ఇరు జెంట్లకి గ్రామ పెద్దలు మొదటి విజేత గా కమలాపురం, రెండోవ విజేత గా మంగపేట, మూడోవ విజేత గా బొమ్మయిగుడెం విజయం సాధించారు.గెలిచిన జట్లకు క్యాష్ ప్రైజ్‌ట్రోఫీలు బహుమతులు అందజేసిన గ్రామ పెద్దలు దామెర సారయ్య,కారుపోతుల నర్సయ్య,బెజ్జరి రజినీకాంత్, లోడే కృష్ణ, శ్రీను, నరేష్ , ఈ కార్యక్రమంలో మాసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు క్రీడలో గెలుపు ఓటమి అనేది సహజం క్రికెట్ ఆట ఆడటం వలన స్ఫూర్తి వస్తుంది మరియు ఊరికి పేరు వస్తుంది మరియు నలుగురితో స్నేహం సంబంధలు ఏర్పడుతుంది ఊరిలో ఇంకా వివిధ క్రీడాలో గ్రామ యువకులు ముందు వుండేలా చూడాలి ఊరు కోసం యువకులు ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలి అన్ని అన్నారు.మేనేజ్మెంట్ సభ్యులు చీకంట్ల అజయ్,నానుభాల వినోద్,సోని,రాజేష్,మహేష్,బత్తిని రాఖీ, తాటి చరణ్,ఖాజా, కారుపోతుల మణి వర్మ, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా అవార్డ్ అందుకున్న శ్రావణ్

మంగపేట, జూన్ 02(తెలంగాణ పత్రిక)

జిల్లాలోని పర్యాటక రంగ అభివృద్ధికి, ఇక్కడి అందాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న యువ కంటెంట్ క్రియేటర్‌కు ప్రభుత్వ అధికారిక పురస్కారం దక్కింది. ములుగు జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా గాజుల శ్రవణ్ కుమార్ జూన్ 02 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఒక ప్రత్యేకమైన గౌరవం లభించింది. మండలంలోని చెరుపల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన గాజుల శ్రవణ్ కుమార్ గౌడ్ పర్యాటక రంగంలో చేసిన విశేష కృషికి గాను జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు చేతుల మీదుగా శ్రావణ్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ముఖ్యంగా అవార్డుకు దారితీసిన శ్రావణ్ కుమార్ క్రియేటివిటీ అంత ములుగు అందాలను ప్రపంచానికి చాటడం ప్రకృతి రమణీయతకు, దట్టమైన అడవులకు, చారిత్రక కట్టడాలకు ములుగు జిల్లా కేరాఫ్ అడ్రస్. లక్నవరం



సరస్సు, బొగత జలపాతం, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ వంటి ఎన్నో అద్భుతమైన ప్రాంతాల విశిష్టతను శ్రావణ్ తన డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతికతను, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుంటూ.. ములుగు జిల్లాలోని అన్వేషించని పర్యాటక ప్రాంతాలను సైతం తన వీడియోలు, ఫోటోల ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారు. స్థానిక పర్యాటక రంగానికి శ్రావణ్ చేసిన కంటెంట్ క్రియేషన్ వల్ల జిల్లాకు పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంలో పరోక్షంగా దోహదపడింది.

-మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు

అవార్డు ప్రధానం చేసిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లా లాంటి గిరిజన, అటవీ ప్రాంతాల్లో దాగి ఉన్న పర్యాటక సంపదను వెలికితీసి, డిజిటల్ ప్రపంచంలో జిల్లా కీర్తిని పెంచడంలో శ్రావణ్ కుమార్ లాంటి యువకులు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ సైతం శ్రవణ్ సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో జిల్లా పర్యాటక శాఖకు మరింత మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు మంత్రి సీతక్క, కలెక్టర్ బోర్ఢే హేమంత్ సహదేవరావు ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నా జీవితంలో మరువలేని అనుభూతి అని అలాగే నా సొంత జిల్లా ములుగులోని అందాలను, సంస్కృతిని ప్రపంచానికి చూపించడమే నా లక్ష్యం. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది అని శ్రవణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, చెరుపల్లి కొత్తపేట గ్రామస్తులు పాల్గొని శ్రావణ్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక గ్రామీణ ప్రాంత యువకుడు తన ప్రతిభతో జిల్లా స్థాయి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## 99రోజుల్లోనే కామారెడ్డిజిల్లాలో 10 రంగాల్లో విప్లవాత్మక మార్పులు

-ప్రభుత్వ బిసి బిసి సంక్షేమ శాఖ సలహాదారు హనుమంతరావు

కామారెడ్డి ,జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 10 రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు హౌజింగ్ బోర్డులో గల అమరవీరుల స్తూపం వద్ద అమరులకు ఘన నివాళులర్పించారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఇటీవల నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలు చల్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో



ఆయన మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన 99 రోజుల్లోనే జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కింద 10 రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. పారిశుద్ధ్యం, ఆరోగ్యం, అర్బన్-అలైవ్, సంక్షేమం, బాలల భద్రత, వ్యవసాయం, విద్య, యువత-క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణం రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, 16న మండల సభలు, మే 2, 3



తేదీల్లో నియోజకవర్గ సభలు, మే 22న జిల్లా సభ నిర్వహించి క్షేత్రస్థాయి అమలుపై సమీక్షించామన్నారు. జిల్లాలో 9,448 ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపన చేయగా 5,386 భవనాలకు పై కప్పుల నిర్మాణం పూర్తయ్యిందని, 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాల ద్వారా 4,170 మందికి పరీక్షలు నిర్వహించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను నిరుపేదలకు అందిస్తున్న అన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన తెల్ల రవికుమార్

కోటగిరి తెలంగాణ పత్రిక 2.

కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోరే కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను తెల్ల రవికుమార్ ఆవిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా మండల నాయకులు అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై తెలంగాణ జై జై తెలంగాణ అమరవీరులు అమరహై అమరహై అంటూ పలు నినాదాలు చేశారు. అనంతరం తెల్ల రవికుమార్ మాట్లాడుతూ.... ముందుగా మండల ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి దశ మలిదశ సాయుధ పోరాటాలు అన్ని వర్గాల ప్రజలు యువకులు విద్యార్థులు ఉద్యోగ సంఘాలు మహిళలు ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధన



మాత్రం కెసిఆర్ తోనే సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎనకబడటానికి ఆంధ్ర పాలకులే అడ్డుపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 10 ఏళ్ల పాలనలో ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి పరిచిన మహానేత మన కేసీఆర్ అని అన్నారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి మహా నాయకుడు అని అన్నారు. ఆయన సహకారంతోనే సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందజేశారన్నారు. .రైతులకు రైతు భరోసా రైతు బీమా బాలింతలకు కేసీఆర్ కిట్టు ఒంటరి మహిళలకు పించను ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అనే పథకాల పేరుట రాష్ట్ర ప్రజలకు చేయూతనందించారన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలించే నాయకులు ఎన్నికల్లో లేనిపోని 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. వచ్చిన రెండున్నర సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీశారని రాష్ట్ర ప్రభుత్వానికి విమర్శించారు. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ కన్నా మంచి పరిపాలన అందిస్తామని తెలంగాణ ప్రజలకు కల్లి బొల్లి మాయమాటలు చెప్పి అధికారం చేపట్టినారని ఎద్దేవ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పగ్గాలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోరే కిషన్ సమీర్ నజీర్ చిన్న అరవింద్ గంగా ప్రసాద్ గౌడ్ శంకర్ గౌడ్ పాల గంగారం మోరే జీవన్ పల్లపు రాజు హనుమన్లు మైనార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంతోమంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

-తెలంగాణ అవతరణ దినోత్సవంలో

-మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

ఊర్కొండ జూన్ 02 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో స్టేజి దగ్గర మంగళవారం రోజు బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా మరియు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డా.సి.లక్ష్మారెడ్డి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,నాడు ఉద్యమనేతగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఎంతోమంది విద్యార్థుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తెలంగాణ పోరాటం అగ్నికణంగా ఎగిసి పడిందని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబండ వర్గాలు సమర శంఖారావం పూరించాయని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలు ముందుకు సాగి కేంద్రం మెడలు వంచి తెలంగాణను సాధించారని తెలిపారు.వంటావార్పు, సడక్ బంద్, రైల్‌రోకో, మానవహారాలు, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, ధూమ్ ధామ్ కళాప్రదర్శనలతో ఆనాడు తెలంగాణ రాష్ట్రమంతా దద్దరిల్లిపోయిందని పేర్కొన్నారు. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్కే దక్కిందని గుర్తుచేశారు. పదేండ్ల తన పాలనా కాలంలో సీఎంగా కేసీఆర్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, బంగారు తెలంగాణ తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ రెండున్నర కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం మళ్లీ అధోగతి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ఇంచార్జ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు,యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మారం - చెరుకూరు రోడ్డు నిర్మాణం కొరకు ప్రజా సంతకాల సేకరణ

**-'ప్రజా పోరాట సమితి**

**-సంతకాల సేకరణ అనంతరం సుప్రీంకోర్టు, హైకోర్టులకు పంపనున్నట్లు వెల్లడి**

**-ఇసుక రవాణాకు లేని అటవీ అనుమతులు.. రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా మారాయా?**

వాజేడు, జూన్ 2:(తెలంగాణ పత్రిక) ప్రతినిధి



వాజేడు మండలం పేరూరు, ధర్మారం, చెరుకూరు రహదారి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ప్రజా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంఘం అధ్యక్షులు ముత్తేబోయిన మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ మరియు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా రవాణా, అత్యవసర వైద్య సేవలకు ఎంతగానో ఉపయోగపడే ఈ రహదారిని ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన మండిపడ్డారు.

**-ఇసుక రవాణా కోసమేనా రహదారులు?:**

ఇసుక ర్యాంపుల పేరుతో, అడ్డగోలు ఇసుక రవాణా చేస్తూ ప్రజలకు ఉపయోగపడే రోడ్లను పూర్తిగా ధ్వంసం చేశారు. అనంతరం కనీసం మరమ్మతులు గానీ, పునర్నిర్మాణం గానీ చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం. ఈ ఇసుక మైనింగ్ ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టారా? లేక అధికారులు, రాజకీయ నాయకుల జేబులు నింపుకోవడానికి ఏర్పాటు చేశారా? అని మహేందర్ ప్రశ్నించారు.

**-అటవీ శాఖ అనుమతులపై నిలదీత:**

రోడ్డుపై భారీ లారీలు తిరుగుతూ ఇసుక రవాణా జరుగుతున్నప్పుడు, అటవీ శాఖ అధికారుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అనుమతులు తీసుకుందా లేదా అని ఆయన నిలదీశారు. ఒకవేళ అనుమతులు ఉంటే ఆ వివరాలను బహిర్గతం చేయాలని, లేదంటే అటవీ శాఖ అధికారులు దీనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు రోడ్డు పాడవుతుంటే చూస్తూ ఊరుకున్న అటవీ శాఖ అధికారులు, నేడు రోడ్డు నిర్మాణానికి అడ్డు ఎందుకు పడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**-అధికారులు నిర్లక్ష్యపు నిద్ర వీడాలి:**

"ప్రజలు ముందు పుట్టారా? చట్టాలు ముందు పుట్టాయా? చట్టాలను చుట్టాలుగా మలుచుకునే ప్రభుత్వ శాఖలు ముందు పుట్టాయా?" అని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ప్రజలు కట్టే పన్నుల వల్లే ప్రభుత్వాలు నడుస్తున్నాయని, అధికారులకు జీతాలు అందుతున్నాయని గుర్తుచేశారు. కానీ, నేడు అదే ప్రజలకు కనీసం నడవడానికి, అత్యవసరాలకు రోడ్డు కూడా లేని దుస్థితి రావడం సిగ్గుచేటన్నారు. అధికారులు ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మానేసి, నిర్లక్ష్యపు నిద్ర నుండి మేల్కోవాలని, లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**-న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం:**

ఈ సంతకాల సేకరణ అనంతరం, ప్రజా ఉద్యమ సారథులు జాడి ఈశ్వర్ నేతకాని సలహాలు, సూచనల మేరకు ప్రజా న్యాయం కోసం సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించనున్నట్లు సంఘం సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుమ్మరి శ్రీనాథ్, గార రవి మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుంది

**-మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి**

ఊర్కొండ జూన్ 02 (తెలంగాణ పత్రిక)





నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఎంకేజీ యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అమరవీరుల స్మారకార్థం నిర్వహించే యుపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డా.సి.లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.మ్యాచ్ ప్రారంభోత్సవానికి ముందు తెలంగాణ రాష్ట్రంకై ప్రాణాలు అర్పించిన అమరవీరులకు, రెండు నిమిషాలు వారి ఆత్మశాంతికై మౌనం పాటించడం జరిగింది.అనంతరం ఫైనల్ లోకి వెళ్లిన అక్బర్ వారియర్స్ టీమ్ ని మరియు ఏఆర్ వారియర్ టీంని అభినందించి ఫైనల్ మ్యాచ్ ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో అందరూ క్రికెట్ ఆడాలని సూచించారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి ప్రదాత మరియు షీల్డ్ దాత ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ 10,116 రూపాయలు. రెండో బహుమతి ప్రదాత కొండ గిరి 5,116 రూపాయలు, సౌండ్ మరియు టెంట్ దాత అంచోజు రాజేష్ చారి, షీల్డ్ దాత తిరుమొని బాలు గౌడ్,బంతులు మంచినీటి దాత ఆలకుంట మల్లేష్ వీళ్ళందరు ఇలాగే యువత ను క్రిడలాలలో ప్రోత్సహిచాలని రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అభినందించారు.ఈ టోర్నమెంట్ కు ఆర్గనైజర్లు ఎండి అక్బర్, మోటపురం ఆంజనేయులు, కప్పెర చందు, తాళ్ల శివ గౌడ్ గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజప్రతినిధులు, కార్యకర్తలు, సి ఎల్ ఆర్ అభిమానులు, ఊర్కొండపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**-తెలంగాణ అభివృద్ధికి పోలీసులే భద్రతా కవచం**

**రాష్ట్ర ప్రగతిలో సైబరాబాద్ పోలీసుల సేవలు కీలకం**

**సీపీ డా. ఎం. రమేష్**

రంగారెడ్డి జిల్లా, జూన్ 02, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పేర్కొన్నారు. 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడిన ఆయన, ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలో అభివృద్ధి, సంక్షేమం, సాంకేతిక ఆవిష్కరణలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సైబరాబాద్ ఒకటిగా అవతరించిందని సీపీ వెల్లడించారు. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విమానాశ్రయం, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్, తలసరి ఆదాయం వంటి కీలక సూచీలలో తెలంగాణ సాధిస్తున్న పురోగతి ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు, సేవా పతకాలను సీపీ ప్రదానం చేశారు. మహోన్నత సేవా పతకాలకు అదనపు డీసీపీ ఎస్. రవికుమార్, రిజర్వ్ ఎస్ఐ జి. అశోక్ ఎంపిక కాగా, ఉత్తమ సేవా పతకాలకు పలువురు అధికారులు ఎంపికయ్యారు. అదేవిధంగా సేవా పతకాలకు కమిషనరేట్‌కు చెందిన మరో 37 మంది అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. వేడుకల్లో భాగంగా హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం, అనాథాశ్రమానికి చెందిన 28 మంది చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీపీ బహుమతులు అందజేశారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి షహీన్ అఫ్రోజ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీసీపీలు, ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## అయ్యవారిపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వాజేడు జూన్ 02, తెలంగాణ పత్రిక




అయ్యవారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో సర్పంచ్ మడకం బెనినీ, పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరు తెలంగాణ తల్లి ఫోటోకు పూలు జల్లి నమస్కరించి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం మిఠాయిలు ఒకరొకరు తినిపించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఉప సర్పంచ్ కాళేశ్వరపు సర్వేశ్వరరావు , వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం అమల్లోకి

**-జూన్ 2 నుంచి అధికారికంగా అమలు**

**-న్యాయవాదుల భద్రతకు ప్రత్యేక చట్టం**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్, జూన్ 2 (తెలంగాణ పత్రిక):


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
ORDER:
NOTIFICATION
( BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
SECTION OFFICER

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ కోసం రూపొందించిన తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్--2026ను జూన్ 2, 2026 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు న్యాయ శాఖ జి.ఓ.ఎంఎస్. నం. 41ను మంగళవారం విడుదల చేసింది. రాష్ట్ర గెజిట్ ప్రత్యేక సంచికలో నోటిఫికేషన్ ప్రచురించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం (తెలంగాణ చట్టం నం.16 ఆఫ్ 2026)లోని నిబంధనలు జూన్ 2 నుంచే అమలులోకి వస్తాయి. గవర్నర్ ఆదేశాల మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేయబడినట్లు పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా న్యాయవాదులపై జరిగే దాడులు, బెదిరింపులు, వేధింపులు, తప్పుడు కేసుల నమోదును అరికట్టేందుకు చట్టపరమైన రక్షణ కల్పించనున్నారు. అలాగే విధుల నిర్వహణలో న్యాయవాదులకు భద్రత, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. న్యాయవాదుల భద్రత, గౌరవం మరియు వృత్తిపరమైన స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్ర న్యాయవాదుల వర్గాలు స్వాగతిస్తున్నాయి.

## తువ్వాల పాట పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి

ఊర్కొండ జూన్ 02 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో మాధారం గ్రామ సర్పంచ్ చిక్కొండ్ర మల్లేష్ నిర్మాతగా, కవి రచయిత రామ్ పెరుమాండ్ల రచించి, పెద్దపూర్ అనిల్ పాడిన పాటను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పోస్టర్ ను ఆవిష్కరించారు. స్థానిక కవులను, కళాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.కార్యక్రమంలో ఊర్కొండ మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి ,ఊర్కొండ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట, జూన్ 2 తెలంగాణ పత్రిక:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేష్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఆవరణలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలు



ముధోల్:02జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని జెండాను ఎగరవేశారు. తహసిల్ కార్యాలయంలో తహాసిల్దార్ శ్రీలత , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లవ కుమార్ , పోలీస్ స్టేషన్ లో సీఐ జి.రవీందర్ నాయక్ , గ్రామపంచాయతీ కార్యాలయంలో షబానా ఎజాజ్ ఉద్దీన్ , ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సరోజని, విద్యా వనరుల కార్యాలయంలో మండల విద్యాధికారి రమణ రెడ్డి , వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్త డాకార్తీక్ , వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రచన , సామాజిక ఆసుపత్రిలో సూపర్డెంట్ అనిల్ జాదవ్, ఎస్ సి హాస్టల్ వార్డెన్ గోదావరి,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్ లు, మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



తానూర్:02జూన్ (తెలంగాణ పత్రిక)

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో మనిషా అన్నారు. తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాల డీలర్లతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న విత్తనాలు, ఎరువులు ను, మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ జుబేర్, మండలంలోని విత్తనాలుడీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలు



తానూర్:02జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన తానూర్ తో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. తహసిల్ కార్యాలయంలో తహాసిల్దార్ మహేందర్ నాథ్ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మనిషా ,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్ లు, మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఎంపీడీవో కార్యాలయంలో రాజేందర్ తహసీల్దార్ కార్యాలయంలో మారుతి రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఆవరణలో సర్పంచులు వివిధ పార్టీల కార్యాలయంలో అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-తహసిల్దార్ గంగాధర్ జాతీయ జెండా ఆవిష్కరణ

కోటగిరి తెలంగాణ పత్రిక 2.

కోటగిరి మండల కేంద్రంలోని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించి ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వివిధ గ్రామాలలో గ్రామ పంచాయితీ కార్యాలయాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సహకార సంఘ కార్యాలయాలలో సహకార సంఘ చైర్మన్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గంగాధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విష్ణు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై సునీల్ సునీల్, మండల సమైక్య భవనంలో ఏపియం భాస్కర్ కోటగిరి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రాజు పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ సురేష్ కుమార్ ప్రభుత్వ సెకండరీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ముబీన్ జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని తెలంగాణ తల్లి గీతాన్ని ఆలపించారు.



అనంతరం అధికారులు మాట్లాడుతూ... మండల ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మండల వివిధ గ్రామాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి సహకార సంఘ చైర్మన్ కూచి సిద్దు మాజీ సర్పంచ్ హంగర్గ స్వరూప గంగాధర్ మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ పుల్లెల మోహన్ రావు మండల ప్రజా ప్రతినిధులు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లు, మండలాల గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక నియోజకవర్గం ప్రతినిధి, తెలంగాణ పత్రిక, జూన్ 2.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలశీ, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాధం జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ ని, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన, తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తుందని,సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, ఎస్ టి సెల్ అధ్యక్షులు యాలం బుచ్చిబాబు,పినపాక మాజీ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్వతంత్ర రెడ్డి, కంది విజయ్, పేరం వెంకటేశ్వర్లు, సర్పంచులు అరికెల అలివేలు, తోలెం స్వప్న, ఉపసర్పంచులు , దాట్ల రాజేష్, నిట్ట శిరీష, బోడ తిరుపతి, కొమరం ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్‌లో పోష్ కమిటీ ఏర్పాటు చేయాలి

మహిళా న్యాయవాదుల డిమాండ్ రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌కు వినతి

రంగారెడ్డి, జూన్ 02,(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి బార్ అసోసియేషన్‌లో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం--2013 (పోష్ చట్టం) ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ)ని తక్షణమే ఏర్పాటు చేయాలని మహిళా న్యాయవాదులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మహిళా న్యాయవాదులు విడుదల చేసిన ప్రకటనలో, న్యాయవాద వృత్తిలో మహిళలు అవమానాలు, అనుచిత వ్యాఖ్యలు, వేధింపులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం బార్ అసోసియేషన్‌లో అధికారిక ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ లేకపోవడంతో బాధితులు తమ సమస్యలను



నమోదు చేసుకునే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత, గౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం ప్రతి సంస్థలో పోష్ కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఇప్పటికే రాష్ట్రంలోని బార్ అసోసియేషన్లకు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ రంగారెడ్డి బార్ అసోసియేషన్‌లో ఇప్పటివరకు కమిటీ ఏర్పాటు కాకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. పోష్ కమిటీ ఏర్పాటు చేయడం కేవలం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా, మహిళా న్యాయవాదులు భయాందోళనలు లేకుండా, గౌరవప్రదమైన వాతావరణంలో తమ వృత్తి బాధ్యతలు నిర్వర్తించేందుకు అవసరమైన రక్షణ కల్పిస్తుందని తెలిపారు. అందువల్ల ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి అంతర్గత ఫిర్యాదుల కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని రంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మహిళా న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ లేడీ రిప్రజెంటేటివ్, రంగారెడ్డి జిల్లా బీసీ మహిళా అధ్యక్షురాలు దేవరకొండ జ్యోతి, మెహరుద్దీన్ రాధ, నళిని, శ్రీలత, రవీనా, శ్రీలక్ష్మి, శ్రీవాణి, స్రవంతి, పింకీ సుమా తదితర మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు..ఖ

# డాక్టరేట్ పొందిన శ్రీజను సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

ఇల్లంతకుంట, జూన్ 2 తెలంగాణ పత్రిక:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన డాక్టర్ మీసాల శ్రీజను తాళ్ళల్లపల్లె గ్రామ పంచాయతీ పాలకవర్గం మంగళవారం ఘనంగా సన్మానించింది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇటీవల అగ్రికల్చర్ అగ్రానమీ లో డాక్టరేట్ పొందిన డాక్టర్ శ్రీజను, అదేవిధంగా ఇటీవల పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన తాళ్ళల్లపల్లె విద్యార్థులు వర్షిణి, లహరి, నవ్య, ప్రణీత, కోశిని హర్షిత, చరణ్ కుమార్, ఉదయ్ కుమార్‌లిలను సర్పంచ్ కనకరాజు పాలకవర్గం తరఫున శాలువా కప్పి, మెమెంటోలు అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కనకరాజు మాట్లాడుతూ తాళ్ళల్లపల్లె ప్రాథమిక పాఠశాలలో చదివి నేడు డాక్టరేట్ పొందిన డాక్టర్



మీసాల శ్రీజను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పది, ఇంటర్‌లో ప్రతిభ చూపిన వారంతా ఉత్తమ ఆశయంతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం డాక్టరేట్ పొందిన డాక్టర్ శ్రీజ స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ ప్రాథమిక పాఠశాల చదువే పునాదిగా నిలుస్తుందని, ఆ పునాది దృఢంగా ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోగలమని తెలిపారు. అనంతరం పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులు తమ లక్ష్యాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్ల కమలాకర్, వార్డు సభ్యులు కొలుపుల సందీప్, నేనె కేత శ్రీనివాస్, మీసాల రవీందర్, కాముల్ల కవితలి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మీసాల లీల, హెచ్ఎం హరిప్రసాద్, ఉపాధ్యాయులు కోల శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సప్న, నాయకులు గుర్రాల రాజయ్య, నూనె శ్రీనివాస్ యాదవ్, కోశిని అంజయ్య, కొలుపుల లక్ష్మణ్, కొలుపుల పెద్ద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పాపన్నపేట, జూన్ 02:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని కుర్తివాడ గ్రామ శివారులో మంజీరా నది నుంచి సోమవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు.ఇసుక లోడ్ తో ఉన్న రెండు ట్రాక్టర్లు, ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన మరో తొమ్మిది ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# జడ్‌పీహెచ్ఎస్ అధ్యాపకులతో సర్పంచ్ సమీక్ష సమావేశం

-బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

-సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కోదురుపాక సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్, ఉపసర్పంచ్ బాలాగోని గోపాల్‌తో కలిసి కోదురుపాక జడ్‌పీహెచ్ఎస్ హెచ్ఎం ఉషారాణి మరియు అధ్యాపకులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.ఇటీవలి రోజులుగా పాఠశాలపై ప్రచారంలో ఉన్న అపోహలను నివృత్తి చేయడం, ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, బడిబాట కార్యక్రమాన్ని



విజయవంతం చేయడంపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ మాట్లాడుతూ, జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో కోదురుపాకతో పాటు పరిసర గ్రామాల పేద విద్యార్థులను బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే అధ్యాపకులు, పేరెంట్స్, విద్యార్థుల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే అంశంపై కూడా చర్చించినట్లు చెప్పారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యుడు అన్నదాత లక్ష్మీనారాయణ, నాగుల వంశీ, విద్యా కమిటీ సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

-జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ బోడ రమేష్.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.

పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ బోడ రమేష్ పాల్గొని మాట్లాడుతూ త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రం, నేడు ప్రజా పాలన, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకత్వంలో ముందుకు సాగుతోంది అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేస్తూ, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు . సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే మా ధ్యేయం. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచ్ లు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-వర్షాకాల సన్నద్ధతకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి


-జూన్ 4, 6, 8, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు

-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక





ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పర్యావరణ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక, పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాల సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి మంగళవారం రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామసభల్లో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాల పరిస్థితులు, వాతావరణ మార్పులు, పంటల సాగు విధానాలు, వ్యవసాయ సూచనలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆకస్మిక వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, జిల్లా వైద్యాధికారి రజిత, ఇరిగేషన్ అధికారులు కిశోర్ కుమార్, సంతు ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్02 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మంగళవారం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తాసిల్దార్ విజయలక్ష్మి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏఎస్ఐ సాగర్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఎంఆర్సి గ్రామపంచాయతీ వివిధ ప్రభుత్వ కార్యాలయాలు కార్యాలయాల సిబ్బంది మాసాయిపేట్ తహసిల్దార్ జ్ఞానజ్యోతి జాతీయ జెండా ఎగురవేసి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా తెలంగాణ ఆవిరవించి ందని పేర్కొన్నారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా పనిచేద్దామని తహసిల్దార్ భాగ్యలక్ష్మి అన్నారు. వెల్దుర్తి మండల ప్రజా ప్రతినిధులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకునే దిశగా ముందుండాలని సూచించారు. ప్రజల సమ స్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండల వ్యాప్తం గా ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రైతులు పండించే ధాన్యాన్ని విక్రయించడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తనవంతు కృషిగా బాధ్యతగా నిధులు నిర్వహి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి సుధాకర్ గౌడ్ నరసింహారెడ్డి తలారి మల్లేష్ నంబూద్రి గుప్తా మల్లేష్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాపన్నపేట, జూన్ 02: (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక పాపన్నపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రతాప రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీనివాస రాజు,ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహాశీల్దార్ సతీష్ కుమార్ మువ్వన్నెల జెండా ఎగురావేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,భారాస పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గునిశెట్టి మల్లేశం,పాపన్నపేట,కొత్తపల్లి ఉప సర్పంచులు సద్దాం హుస్సేన్,వాంకిడి రాము,వివిధ పార్టీ నాయకులు..కుమ్మరి జగన్,ఉప్పరి వెంకటేశం,ఆకుల శ్రీనివాస్,గౌస్,దోసని సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలి ఎంపీడీవో :శ్రీధర్



తానూర్ :02జూన్ (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా విడుదలైన నిధులతో గ్రామాల్లో చేపట్టిన మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీధర్ అధికారులను, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.దమంగళవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఈఓ నరేందర్, ఏపీవో శివలింగం, పి ఆర్ ఏ పి శివలింగయ్య, మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

-విజేతలకు నగదు బహుమతులు అందజేత

-కన్నం సుదర్శన్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపల్లి గ్రామ విద్యార్థుల కోసం ప్రముఖ సామాజిక సేవకుడు కన్నం సుదర్శన్ ఆధ్వర్యంలో గత ఆదివారం ఐఎన్‌సీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) జాతీయ ఉద్యమంలో పోషించిన పాత్ర అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిగా తోడేటి అద్విత్ రూ.1,000, ద్వితీయ బహుమతిగా జాగిరి ఆద్య రూ.500, తృతీయ బహుమతిగా గంగాధర జోషిక రూ.250 గెలుచుకున్నారు.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహిస్తూ ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన పలువురు గ్రామ పెద్దలు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో చరిత్ర పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు రచనా నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అనంతపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగాధర కావ్య లక్ష్మణ్, ఉప సర్పంచ్ గొడిసెల తిరుపతి గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, అనంతపల్లి జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

-నెహ్రూ నగర్ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -02, తెలంగాణ పత్రిక




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూ నగర్‌లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహిఒచిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుక అరుణ, ఎస్‌డీసీ చైర్మన్ ఆరుకాల లావణ్య, వైస్ చైర్మన్ బొజ్జ సత్యనారాయణ, మేరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, డా. వేద ప్రకాష్ జోషి, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

# విధి నిర్వహణలో అంకితభావానికి సీఐ వెంకటేశ్వర్లుకు సేవా పతకం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.



నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన పినపాక – ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించిన సీఐ వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం సేవా పతకం ప్రదానం చేసింది.పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన సి ఐ వెంకటేశ్వర్లు, ముఖ్యంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక సేవా పతకంతో సత్కరించింది. ఈ సందర్భంగా సహచర పోలీసు అధికారులు, సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వ గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ను కలిసిన పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా నాయకులు



జగిత్యాల జూన్ 02 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించిన పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి.

# పంచాయతీ కార్యదర్శులకు సన్మానం

ముధోల్: 02జూన్(తెలంగాణ పత్రిక)



మండలంలోని విట్టోలి నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా రాజు ఇటీవలే బాధ్యతలను స్వీకరించారు. దీంతో మంగళవారం సర్పంచ్ కాలేవార్ రుచిత – దిగంబర్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన అనూష బదిలీ కావడంతో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ రుచిత – దిగంబర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సాగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్...

వీణవంక ప్రతినిధి, జూన్ 2( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా వీణవంక బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు మన భాష, మన యాస, మన సంస్కృతి, మన సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా మరింత గర్వంగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, సిహెచ్ నరసింహ రాజు, మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ దాసరి భాస్కర్,ముత్యాల రవీందర్ మండలం ప్రధాన కార్యదఉడుత కుమార్, మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి స్వామి, కొండల్ రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ తిరుమల్ యువమోర్చా మండల అధ్యక్షులు హరికృష్ణ ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు మల్లేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అప్పని కొమురయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, సముద్రాల దామోదర్, మారం తిరుపతిరెడ్డి , బూతు అధ్యక్షులు దేవాల్ రెడ్డి, మోటం శ్రీనివాస్, కంకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన స్థలంలో అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ సీరియస్

-నిర్మాణ పనులు వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశం

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 02.

(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని ప్రభుత్వ దవాఖానకు చెందిన భూమిని కొందరు వ్యక్తులు, అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానిక ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు, కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్పందిస్తూ... ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, సంబంధిత భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గూడూరు తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం టిబిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా సురేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాయితోజు దేవేందర్ చారిలు, జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ను కలిసి, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయం లో అధికారులు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించినట్లు సమాచారం. అయితే కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని రక్షిస్తారా?, లేక భూ కబ్జాదారులకు సహకరిస్తారా?, అనే అంశంపై స్థానిక ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వ దవాఖాన స్థలాన్ని పూర్తిగా పరిరక్షించి, ఆక్రమణలను తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని వారు కోరుతున్నారు

# సిరికొండలో ఇందిరమ్మ గృహప్రవేశాలు

-సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ఇల్లంతకుంట, జూన్ 2 తెలంగాణ పత్రిక:





ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామంలో మంగళవారం 8 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు జరుపుకున్నారు. పయ్యావుల లక్ష్మి, పయ్యావుల లచ్చవ్వ, తిప్పరవేణి లత, తిప్పరవేణి బాలక్ష్మి, కోల మహేశ్వరి, నీలం మౌనిక, ఉమ్మరవేణి లచ్చవ్వ, గొల్లపల్లి నరేష్‌లిలు జరుపుకున్న గృహప్రవేశ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు.అనంతరం ఇల్లంతకుంట మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను, 80 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడం, వారి కళ్లల్లో సంతోషాన్ని చూడటం ఆనందంగా ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని, వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఊరటనిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 24 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగానే ఆర్థిక సహాయాలు మంజూర వుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ ఎంపీడీవో శశికళ తహసీల్దార్ సురేష్ ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్యలి, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు సిరికొండ సర్పంచ్ గొడుగు విఠల్, సిరికొండ గ్రామశాఖ అధ్యక్షుడు బి.బాలమల్లు, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, కోలపురి అంతగిరి, తీగల పుష్పలత, బొల్లవేణి రమేశ్, కె.నవీన్ రెడ్డి, చంద్రారెడ్డి, నేరెళ్ల విజయ్ గౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

-ఓదెల జున్02 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలో ని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన తహసిల్దార్ దిరాజ్ కుమార్ న్యాయస్థానం ఆవరణంలో న్యాయమూర్తి జెండా ఎగరవేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో జండా ఎగరవేసిన డాక్టర్ సాయ బిజీ ఖాన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ వై రమేష్ పేదరిక నిర్మూలన కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు నీటిపారుదల శాఖ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ కారణంలో ఎస్సై దీకొండ రమేష్ జెండా ఆవిష్కరించారు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రెండో విడత ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కేటాయించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 2:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలైన వారికి రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న రెండో విడత ఇందిరమ్మ ఇల్లు పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిరుపేదలైన వారికి ఇల్లు ఇవ్వాలని మిర్యాలగూడలో మున్సిపాలిటీ ఆవరణంలో అంబేద్కర్ మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ అనంతరం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిల్లా కనకయ్య, దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సహాయ కార్యదర్శి ధనవత్ శాంత, జమ్ముల కోటయ్య, పి సైదులు, తదితరులు ఉన్నారు

# ఘనంగా 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే లు భాస్కరరావు, తిప్పన**

**మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 2:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి జాతీయ జెండా మరియు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ ని, ఆయన నిరంతర పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో



ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అనంతరం పట్టణ నడిబొడ్డున ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి మరియు హౌసింగ్ బోర్డు లోని ప్రొఫెసర్ . జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయ సాధనకు



ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లుబల్లి అమరేందర్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున దారి, ఎండి. మగ్దూం పాషా, ఎండి. మోశిన్ అలీ, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదులు యాదవ్, ఎండి. సహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి. మాజీద్, ఎండి. షోయట్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యమకారులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల కోసం న్యాయం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**-తెలంగాణ ప్రభుత్వంబీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి హనుమంతరావు**

**కామారెడ్డి, జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

అగ్ర కులాలకు చెందిన వారైనా కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డిలు బీసీలకు న్యాయం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హన్మంత్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



హన్మంత్ రావు మాట్లాడుతూదేశానికి మూడు సార్లు నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని, ఆయన బీసీ అయి కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. అగ్ర కులానికి చెందిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల గురించి ఆలోచిస్తున్నారని వీహెచ్ తెలిపారు. దేశవ్యాప్తంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ 4500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీల కన్నా బీసీలు ఎక్కువగా ఉన్నారని, బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని గమనించారని చెప్పారు. అందుకే బీసీల లెక్క తేల్చాలని నిర్ణయించారని, దేశవ్యాప్తంగా కులగణన జరగాలని పట్టుబట్టారని వివరించారు.

# ఏరియాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 2**

కొత్తగూడెం ఏరియాలో 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.00గంటలకు జిఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ లో గల అమరవీరుల స్తూపనికి మరియు ప్రొ.జయశంకర్ కి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు , అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ ( టి రన్) నిర్వహించారు . అదే విధంగా ఉదయం 10.00 గంటలకు ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుత ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 12 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శు



భాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అన్నారు. అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన జి బి టి సి ఎం ఆర్ ఎస్ ఎస్ ఎస్ కమ్యూనికేషన్ సెల్ మెడికల్ ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా రుద్రంపూర్ ప్రగతివనం నందు సాయంత్రం 7 గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన రాసపల్లి మురళికుమార్, ఎం.వి డ్రైవర్, ఆర్ సి హెచ్ పి ని సన్మానించడం జరిగింది . అలాగే కార్పొరేట్ ఫంక్షన్ నందు కొత్తగూడెం ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జి. లక్ష్మీనారాయణ హెచ్ ఓ ఎంవికే కోల్ మైన్ ని సంస్థ చైర్మన్ చే సన్మానం




జరిగింది.ఫ ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు కన్వీనర్, ప్రెసిడెంట్ సీఎం ఓ ఏ ఐపిఓ వికేసిఎం ఎంవి నరసింహారావు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్ ఏజిఎం (సివిల్ ) రామకృష్ణ ఫైనాన్స్ (ఏజిఎం) బిబత్స ఏజెంట్ పివికే రామ్ బరోస్ మెహతో , సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌరియా పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి ఏరియా సెక్యూరిటీ అఫిసర్ అభిలాష్ , ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ కే. సౌజన్య ఐఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్ , ఇతర అధికారులు ,యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనిది

**-అమరవీల స్థూపానికి నివాళులర్పించిన మెదక్ ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి మంగళవారం మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డంవివేక్ వెంకటస్వామి అమరులకు నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఎంతోమంది అమరులు అయ్యారని, వీరి త్యాగాలను వెలకట్టలేదని ఆయన తెలిపారు. అమరవీరుల కుటుంబాలను తమ ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు.వీరితోపాటు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ , ఉపసర్పంచ్ భాను ప్రసాద్,తాహ సిల్దార్ మాలతీ, ఎంపిడివో దామోదర్, రామయంపేట సిఐ సైదా నాయక్, తూప్రాన్ డీఎస్పీ నరెందర్ గౌడ్, స్థానికఎస్సై శివానందం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్, మాజీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, రవి గౌడ్, ఎర్రి కుమార్, రెడ్డి గోపాల్, శివానందం తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వీణవంకలో ఘనంగా సాగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-ప్రభుత్వ ఆఫీసులలో పండుగలా సాగిన ఉత్సవాలు...**







**వీణవంక ప్రతినిధి, జూన్ 2( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రవేట్ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి. వీణవంక కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజమల్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ శోభారాణి,పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతి, వీణవంక జెడ్పిహెచ్ఎస్ లో అశోక్ రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి, వెటర్నరీ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీకాంత్,వీణవంక గ్రామపంచాయతీ లో సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్,మోడల్ స్కూల్లో మోయిజ్ బేగ్,ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సుధాకర్, కేజీబీవీ లో స్పెషల్ ఆఫీసర్ సునీత లు రాజకీయ పార్టీ నాయకుల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించి, జెండా వందనం చేస్తూ, తెలంగాణ పోరులో అమరవీరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులకు బుక్కులు,పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది, జిపి సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరించిన సర్పంచ్ విజయ నాగరాజు



**ఓదెల జూన్ 02 తెలంగాణ పత్రిక**

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలోని గీత కార్మికుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయంలో హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ గౌడ కులస్తులకు రూ.7,000 విలువైన నాలుగు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. అలాగే గతంలో రూ.18,000 విలువైన మట్టి ఇటుకల ట్రిప్‌ను కూడా అందించారు ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. మా గౌడ కులస్తులకు అండదండలుగా ఉంటూ మాకు ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్న ఈ సర్పంచి దంపతులకు ఎప్పుడు మేము రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తోట ఐలయ్య గౌడ్, కాసారపు ఐలయ్య, ముప్పు రాకేష్, మాటూరి మహేందర్, ఆసరి మహేందర్, అట్టేపల్లి రాజు, తుమ్మల లక్ష్మయ్య, జంగా అజయ్, కాశవేని నరేష్, గుండేటి కుమార్, కాసారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలో పండగలగా జరుపుకోవాలీ

**-మెదక్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు బాచుపల్లి పాండు**

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జూన్ 1 (తెలంగాణ పత్రిక )**



ఎమ్మార్పీఎస్ 33వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 7న ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలని ఎమ్మార్పీఎస్ వికలాంగుల జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు కోరారు గోటు విలేజ్.లో భాగంగా సోమవారం ఖాజాపూర్ మిర్జాపల్లి మడూర్ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులతో సమావేశమై జండా దిమ్మెలను నిర్మించాలని ఈనెల 7న జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు బాచుపల్లి పాండు మిర్జాపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కర్రే విజయ్ విహెచ్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు ముత్త గారి స్వరూప ముదిరాజ్ నాయకులు ర్యాల రమేష్ మరియు బిక్షపతి మన్నె రాజు కళ్యాణ్ రాజు వరుణ్ చిలుకయ్య స్వామి దాస్ పవన్ కుమార్ విజయభాస్కర్ ఎల్లమ్మ సాయిలు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# గాలివాన బీభత్సంతో చెట్టు కూలి రెండు ట్రాక్టర్లు ధ్వంసం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, రేగుళ్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ మామిడి చెట్టు కూకటివేళ్లతో సహా విరిగిపడింది. చెట్టు కింద గోగు రమేష్‌కు చెందిన మహీంద్రా ట్రాక్టర్,చప్పిడి ప్రశాంత్‌కు చెందిన ట్రాక్టర్ కూడా చెట్టు కొమ్మల కింద చిక్కుకుంది. ఈ ఘటనలో రెండు ట్రాక్టర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఘటన జరిగిన సమయంలో ట్రాక్టర్ల వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు విరిగిన చెట్టు కొమ్మలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు పడి నష్టం జరుగుతోంది. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు ప్రకృతి వైపరీత్యాల కింద పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-బిజెపి పార్టీ అయోధ్యాపురం గ్రామ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ బూరుగు సాయికుమార్ ఆధ్వర్యంలో



గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 02.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, ఎన్నో పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంగళవారం రోజున అయోధ్యాపురం గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ బూరుగు సాయి కుమార్ గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యం సురేష్ గౌడ్, నాయకులు పూజారి అఖిల్, ఆంగోత్ బాలాజీ, పర్వతోజు శంకరా చారి, పోగుకు వెంకటేశ్వర్లు గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్, లక్కాకుల ప్రశాంత్, పూజరి అజయ్ గౌడ్, బూరుగు ప్రసన్న కుమార్ గౌడ్, పొగాకు భార్గవ్ కృష్ణ గౌడ్, అనపురపు శ్రీకాంత్ గౌడ్, గంధసిరి దిలీప్ గౌడ్, నూకల కృష్ణ యాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఆవరణలో తాగిపడేసిన మద్యం సీసాలు



కామారెడ్డి, జూన్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ కారు పార్కింగ్ చేసే స్థలంలోనే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాగిపడేసిన మద్యం సీసాలు, చిప్స్ ప్యాకెట్లు దర్శనమిచ్చాయి. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన సందర్శకులకు ఈ దృశ్యం కనిపించడంతో అవాక్కయ్యారు. ఉత్సవాల్లో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫుల్లుగా తాగి రెండు మద్యం సీసాలు, చిప్స్ ప్యాకెట్లు పడేయడం పట్ల అభ్యంతరం తెలిపారు. వివిధ పనుల కోసం కలెక్టరేట్కు వచ్చే వారితో పాటు అధికారులతో ఎప్పుడూ బిజీగా ఉండే కలెక్టరేట్ ఆవరణలోనే ఈ దృశ్యాలు చోటు చేసుకోవడం గమనార్హం. మందుబాబులకు కాదేది అడ్డా ఎక్కడైనా తాగొచ్చు అని చర్చించుకోవడం కోసం ఎరుపు.

# ఉద్యోగులహెల్త్ కార్డులపై అపోహలు వద్దు

-పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి

కామారెడ్డి, జూన్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హెల్త్ కార్డుల విషయంలో ఉద్యోగులకు ఎలాంటి అపోహలు వద్దని, సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ఆందోళనకు గురి కావద్దని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ అటానమస్ బాడీని ఏర్పాటు చేస్తోందని, దీనిపై ప్రభుత్వ అజమాయిషీ ఉండదని తెలిపారు. ఈ ట్రస్ట్ కోసం ఉద్యోగుల వేతనాల్లోంచి 1.5 శాతం



కోత విధించారని, ముందస్తు సమాచారం లేకుండా వేతనం కట్ కావడంతో ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. హెల్త్ కార్డ్ స్కీమ్ అమల్లోకి వస్తే కోత విధించినా ఎలాంటి ఇబ్బంది లేదని, విధివిధానాలు లేకపోవడం, ట్రస్ట్ ఏర్పాటు కాకముందే 1.5 శాతం కట్ కావడంతో గందరగోళం ఏర్పడిందని వివరించారు. ఇటీవల సీఎస్ రామకృష్ణారావుతో జరిగిన సమావేశంలో ట్రస్ట్ ఏర్పాటుకు 2-3 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తామని చెప్పారని వెల్లడించారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఒక్కరి నుంచే 1.5 శాతం కట్ అవుతుందని, జూన్ 10 నుంచి హెల్త్ కార్డ్ స్కీము ద్వారా నగదు రహిత చికిత్స అమలులోకి వస్తుందని తెలిపారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కేవలం భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలకు మాత్రమే వర్తిస్తే, ట్రస్ట్ ద్వారా కుటుంబంలో ఆరుగురికి వర్తిస్తుందని పేర్కొన్నారు. 1.5 శాతం కోత ద్వారా ప్రతి నెల ట్రస్టుకు రూ.44 కోట్లు, ప్రభుత్వం తరఫున మరో రూ.44 కోట్లు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# వీణవంకలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పండుగ వలె సాగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జెండాను ఆవిష్కరించిన గ్రామ అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి మహేందర్ గౌడ్...

వీణవంక ప్రతినిధి, జూన్ 2( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ జడల రమేష్ లు హాజరు కాగా,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో టెంకాయ కొట్టి, డీజే పాటలతో, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి నింపుకొని, తెలంగాణ ఆటపాటలతో , వీణవంక టౌన్ అధ్యక్షులు జెండాని ఆవిష్కరించి, జనగణమన ఆలపిస్తూ జెండావందనాన్ని స్వీకరించారు. అనంతరం బి




ఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు నివాళులర్పిస్తూ, తెలంగాణ ఉద్యమంలో ఉప్పెన లాగా మారి, ఉద్యమానికి ఊపిరి పోసిన కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రమని, ఎందరో విద్యార్థుల ప్రాణ త్యాగమని, ఈనాటి కాంగ్రెస్ పాలనలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, అప్పుల రాష్ట్రంగా దర్శనమిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పేదలను మరచి, ధనవంతులకే ఇండ్లను ఇస్తుందని, రాష్ట్రంలో రైతులను వడ్లు, ఎరువుల విషయంలో ఆగం చేస్తుందని, రాబోయే రెండు సంవత్సరాలలో కెసిఆర్ మరలా తిరిగి వస్తాడని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓటుతో సమాధానం చెప్పే రోజు వస్తుందని అన్నారు. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్,జీపీ పాలకవర్గ సభ్యులు నీల శ్రీకాంత్, దాసరపు కొమురయ్య, భోగం అనిల్,బిఆర్ఎస్ నాయకులు దాసరపు రాధాకృష్ణ, అడిగొప్పుల సత్యనారాయణ, సారయ్య,మారముల్ల కొమురయ్య,చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, సజ్జు, క్రాంతి, మధు, సంపత్, రవి, జీవరత్నం, రంజిత్, ఇతర గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,వీణవంక గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులను మరువలేం

-తెలంగాణ సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ పాత్ర మరువలేనిది.

-అమరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం ఉన్నాయని, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతు కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లావణ్య రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, బక్కన్న శ్రీనివాస్ రెడ్డి, హేమ శ్రీనివాస్, బైండ్ల రాజు, పదాల శ్రీనివాస్, జాల




సునీల్, తాళ్ల రాజు, చాకలి నవీన్, మాజీ సర్పంచ్ దయాకర్, సత్తయ్య, మాజీ సర్పంచ్ లంబాడి రమేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# గూడూరులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





గూడూరు మండల ప్రతినిధి జూన్ 02.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నిమ్మతోట నాగ భవాని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో అడ్లకట్ల సత్యనారాయణ, అటవీ క్షేత్ర అధికారి కార్యాలయంలో అటవీశాఖ అధికారి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆ కార్యాలయాధికారులు, గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ లు జాతీయ జెండాను ఎగురవేసి, ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో, ఆ గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేసి, ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అంతేకాకుండా గూడూరు మండల లోని బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వారి కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి, ఉద్యమ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ కోసం, తమ ప్రాణాలను సైతం తృణ ప్రాయముగా కానాలను అర్పించినా , తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎన్నో ఉద్యమాలను చేసి ఆత్మ అర్పణలు చేసి, తెలంగాణ ఉద్యమ వీరులను యాది చేసుకొని, తెలంగాణ ఉద్యమ వీరులందరికీ, తెలంగాణ ఉద్యమాభినందనలు, జోహార్లు తెలియజేస్తూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయితీల సర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143